# TGPSC Group 1 Mains Paper III 2024

**SECTION – I**

1. Is caste withering away in urban India? Substantiate your argument with suitable examples.
భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలో కులం అంతరించి పోతుందా ? తగిన ఉదాహరణలతో మీ వాదనను సమర్థించండి.

2. Policy on Education is essential for Nation's growth. Discuss how the National Education Policy, 2020 can be implemented to meet the requirements of education in India.
దేశాభివృద్ధికి విద్యావిధానం చాలా అవసరం. భారతదేశంలో విద్య అవసరాలను తీర్చడానికి జాతీయ విద్యావిధానం 2020 ని ఎలా అమలు చేయవచ్చో చర్చించండి.

3. (A) Discuss briefly the nature and types of social exclusion that persist among the vulnerable groups in India.
భారతదేశంలో దుర్బల వర్గాల (Vulnerable Groups) పట్ల కొనసాగుతున్న సామాజిక అసమ్మిళితం (social exclusion) యొక్క స్వభావం మరియు రకాలను చర్చించండి.

**OR/లేదా**

(B) Critically examine different models of secularism in India.
భారతదేశంలో లౌకికవాదం యొక్క విభిన్న నమూనాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

4. (A) Analyse briefly various schemes initiated by the Centre and State Governments for the welfare of senior citizens. వయోవృద్ధుల సంక్షేమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వివిధ పథకాలను క్లుప్తంగా విశ్లేషించండి.

**OR/లేదా**

(B) Ayushman Bharat Digital Mission (ABDM) aims to provide digital health IDs for all Indian citizens to help hospitals, insurance firms and citizens access health records electronically when required. Discuss.
ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ABDM) అనేది భారతీయ పౌరులందరికీ డిజిటల్ హెల్త్ ఐడిలను అందించడం ద్వారా ఆసుపత్రులు, బీమా సంస్థలు మరియు పౌరులకు అవసరమైనప్పుడు ఆరోగ్య రికార్డులను ఎలక్ట్రానిక్ పద్ధతిలో యాక్సెస్ చేయడానికి ఉపయోగపడుతుంది. చర్చించండి.

5. (A) 'The emergence of regional parties in India has been a significant development in its democratic journey.' Discuss.
'భారతదేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం ఒక ముఖ్యమైన పరిణామం.' చర్చించండి.

**OR/లేదా**

(B) Discuss the role and functions of the National Commission for Scheduled Tribes.
జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ పాత్ర మరియు విధులను చర్చించండి.

**SECTION – II**

6. 'Constitutional Morality is a significant pillar of the Indian Democracy.' Examine.
'రాజ్యాంగ నైతికత భారత ప్రజాస్వామ్యానికి ఒక ముఖ్యమైన స్తంభం.' పరిశీలించండి.

7. Examine how the 73rd and 74th Constitutional Amendment Acts have strengthened democratic decentralization in India.
73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు భారతదేశంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ఏ విధంగా బలోపేతం చేశాయో పరిశీలించండి.

8. (A) Discuss the powers and functions of the Election Commission of India in conducting free and fair elections.
స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల కమిషన్ యొక్క అధికారాలు మరియు విధులను చర్చించండి.

**OR/లేదా**

(B) Critically examine the working of the collegium system in the appointment of judges to the Higher Judiciary in India.
భారతదేశంలోని ఉన్నత న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కొలీజియం వ్యవస్థ పనితీరును విమర్శనాత్మకంగా పరిశీలించండి.

9. (A) 'The Preamble to the Indian Constitution is the key to open the minds of the makers.' Discuss.
'భారత రాజ్యాంగ పీఠిక రాజ్యాంగ రూపకర్తల మనస్సులను తెలుసుకోవడానికి ఒక తాళం చెవి వంటిది.' చర్చించండి.

**OR/లేదా**

(B) Explain the significance of Fundamental Duties and how they are essential for the progress of the nation.
ప్రాథమిక విధులకు గల ప్రాముఖ్యతను వివరించండి మరియు దేశ ప్రగతికి అవి ఏ విధంగా అవసరమో తెలపండి.

10. (A) Discuss the impact of globalization on Indian culture and society.
భారతీయ సంస్కృతి మరియు సమాజంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని చర్చించండి.

**OR/లేదా**

(B) Evaluate the role of the Finance Commission in maintaining fiscal federalism in India. భారతదేశంలో విత్త సమాఖ్య విధానాన్ని (Fiscal Federalism) కొనసాగించడంలో ఆర్థిక కమిషన్ పాత్రను అంచనా వేయండి.

ABHYAS
IAS ACADEMY
Basics to Brilliance

## SECTION – III

11. Discuss the core principles of Good Governance and its relevance in improving the quality of life of citizens.
సుపరిపాలన యొక్క ప్రధాన సూత్రాలను చర్చించండి మరియు పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో దాని ప్రాముఖ్యతను తెలపండి.

12. Examine the role of Civil Society Organizations in promoting transparency and accountability in governance.
పరిపాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో పౌర సమాజ సంస్థల (Civil Society Organizations) పాత్రను పరిశీలించండి.

13. (A) 'The Governor plays a pivotal role in the State administration.' Examine.
"రాష్ట్ర పరిపాలనలో గవర్నర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు." పరిశీలించండి.

**OR/లేదా**

(B) 'The promise of decentralisation of public service delivery is based on the hope that the local bodies will promote required standards of accountability.' Examine.
ప్రభుత్వ సేవల కల్పన వికేంద్రీకరణ వాగ్దానం అనేది స్థానిక సంస్థలు అవసరమైన మేరకు తగు ప్రమాణాలతో కూడిన జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయనే నమ్మకంపై ఆధారపడి ఉంది." పరిశీలించండి.

14. (A) Discuss briefly how Corporate Social Responsibility (CSR) contributes for achieving Substainable Development Goals.
కార్పోరేట్ సామాజిక బాధ్యత (CSR) అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఎలా దోహదపడుతుందో క్లుప్తంగా చర్చించండి.

**OR/లేదా**

(B) Decentralisation is a necessary tool for good governance. Elaborate.
సుపరిపాలనకు వికేంద్రీకరణ ఒక అవసరమైన సాధనం. విశదీకరించండి.

15. (A) "The Mission Karmayogi initiative of Government of India will revitalize the Civil Services in India and equip them to face the challenges of Governance". Examine.
భారత ప్రభుత్వ మిషన్ కర్మయోగి కార్యకలాపాలు భారతదేశంలో సివిల్ సర్వీసుల పనితీరును పునరుత్తేజ పరిచి అవి పరిపాలన సవాళ్ళను అధిగమించేటట్లు తయారు చేస్తుంది". పరిశీలించండి.

**OR/లేదా**

(B) 'Despite Limitations and Challenges, Poverty Alleviation Programmes ensure socio-economic development in Urban Areas.' Examine.
పరిమితులు మరియు సవాళ్లు ఉన్నప్పటికీ, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు పట్టణ ప్రాంతాలలో సామాజిక-ఆర్థిక అభివృద్ధిని నిర్ధారిస్తాయి. పరిశీలించండి.